# గాలి బుడగలు

## పోతుకూచి సాంబశివరావు

సాయంత్రం ఆరుగంటలు.

సూర్యాస్తమయం. సంధ్యారాగం హుస్సేను సాగరు కొండలపైన ఎర్రరంగు పూసింది, ఎదురుగా వంతెన మీద సీమ తంగేడుపువ్వుల నవ్వులకు పోటీగా.

బాణాల్లా దూసుకు పోతున్నాయి. రోడ్డు మీద కార్లు, వంతెన మీద కర్ర కుర్చీలు జనంతో నిండుతున్నాయి. దంపతులు ఒంటరిగా, మరి కొందరు సంతానంతో, మరి కొందరు బంధుమిత్ర సపరివారంగా విహారం చేస్తున్నారు వంతెన మీద.

హుస్సేను సాగర్ కెరటాల గాలి అందమైన ఆడవాళ్ల తల ముంగురులు, అదృష్టవంతులైన మగవాళ్ళ తలరింగులు నిమురుతోంది.

సాగర్ వంతెన మధ్య ఆగింది కారొకటి. ఇద్దరు దిగారు. ఆ రమణీయమైన ప్రదేశం చిరస్మరణీయమైన విదేశ వాతావరణంలా ఉంది.

జపాను ఇల్లులా ఉన్న ఒక టీ స్టాల్లోంచి తుపాను రొదలా మాటలు విన బడ్డాయి. నల కళ్లజోడు లోంచి శమంతకమణి నా స్నేహితుడి వైపు చూసి నవ్వింది.

'పిలుస్తోంది' అన్నా.

'ఎవరు?'

'టీ'

నవ్వాడు మా వాడు. ఆ వైపు వెళ్ళాం.

శమంతకమణి చాలా తీవిగా ఉంది. ముసలిదైనా ఆ స్టాలులో పని చేసే జనంపైన విసిరే మాటలు కురుక్షేత్రంలోని భీష్ముడి బాణాల్లా రొజాతున్నాయి.

ఆ మాటలకు వచ్చే సమాధానాలు శమంతకమణికి ఒక అంపశయ్య ఏర్పరుస్తున్నాయి.

'కుయ్యో,మంటూ కుర్చీమీద నుంచి లేచింది ఆమె.

'చూడండి.... పరిశుభ్రంగా ఏదీ వుంచరు. ఎన్ని సార్లు చెప్పినా. ఈ కుర్చీలకు నల్లులు కూడా పడుతున్నాయి. పట్టపగలే కుడుతున్నాయీ నల్లులు — ఎంత ధైర్యం!'' అరిచి, ఒక నల్లిని తీసి పాదాలక్రింద వేసి నలిపేసింది భీముడిలా. తర్వాత ఒక చిరునవ్వు నవ్వింది మావాడి వైపు, 'కారు వాడిదే' అని. పసి కట్టింది ఆవిడ.

'వూ.' ఏమిమ్మన్నారు.!'

'ఏముంది'

'మీకు కావలసింది ఉంది' నవ్వింది చిన్న తామరపువ్వు పెదాలు వక్రం చేసి.

'మాకు టీ చాలు' అన్నాడు మావాడు భయపడి.

'అంతే' ఆమె నవ్వు ఏనుగు ఘీంకారంలా ఉంది.

ప్లేట్లు చప్పుడౌతున్నాయి ఒక చోట పేరుస్తుంటే......

'ఒ సీ...... అయ్యగారికి టీ' అధికారంతో ఆవలించింది శమంతకమణి.

'ఇప్పుడు ప్లేటు తెచ్చింది చూశారూ ఎవరనుకున్నారు ఈమే......?'

'ఏమో!' అన్నాను.

'అవును, ఎవరికీ తెలియదు?'

''మీకూనా ?'' అడిగాడు మా వాడు.

'అది నిజమైతే వేనిల్లా ఎందుకంటాను? అంటూ కథ చెప్పే హరిదాసులా చేతులు సర్దుకుంది శమంతకమణి.

వేడి టీ, టీ స్టాలు వేదిక మీదకు వచ్చింది. పసుపు బొంగుల టీ స్టాలు పసందుగా ఉంది లోపల పని చేసే వనితా మణులతో...

మొంపల్లి అమ్మే కుర్రాడు తన పోటీ దుకాణం చూసి కోపంగా శమంతకమణి వైపు తిరిగి, ఒక అరుపు అరిచి, వెళ్ళి పోయాడు. శమంతకమణి వాడిమీద కూడా ఒక విలుకు విసిరింది— నా చెవిలో అరవడమెందుకు? అంటూ.. 'కథ చెప్పండి!' అన్నాడు మావాడు. పోరిడాలు శమంతకమణితో.

'పూర్వం రాజస్థానంలో రాజుల కొలువులో రాణిగారి అంతఃపురంలో పని చేసిన ప్రౌఢ ఈమె. ఇప్పుడు ముసలిదై పోయిందికాని.''

'అలాగా!' మావాడు నివ్వెరపోయాడు.

'ఈ ఊళ్లో అంతఃపురాల్లో నివసించే ఆడ పురుగు ఈమెకు తెలియనిది లేదు.'

'ఊహూఁ'

'అల్లాంటి ఈమెను ఆ దేవికమ్మ లేదూ..... ఎడాపెడా ప్రతినిత్యం చీవాట్లు పెడతుంది! ఎందుకంత కోపం?' శమంతకమణి ముఖం పీచు మిఠాయిలా అల్లుకుపోయింది.

నా చెవిలో వూదాడు మావాడు. నన్నడుగుతుందేమిటి—ఆ దేవికమ్మ ఎవరో నాకేం తెల్సు?' అని బయటికి కూడా అనేశాడు ఆ మణితో.

'ఏమో.....ఈ ఊళ్లో ఆమెను ఎరుగనివారు లేరు' నిశ్చయంగా చెప్పింది శమంతకమణి.

ఒక జాంబవంతుడు లాంటి లావుపాటిం ప్రౌఢ భూయిష్ఠ మానవుడు మీసాలు దువ్వుకుంటూ టీ త్రాగి, శమంతకమణితో కొంచెం రహస్యంగా


ప్రకటన

హెచ్చు వడ్డీ రేటు

ఆల్ ఇండియా ఇంటర్ బ్యాంకు అగ్రిమెంటు క్రింద, సేవింగ్సు బ్యాంకు అకౌంట్లమీద వడ్డీరేటు సాలుకు 3% వరకు, ఫిక్సెడ్ డిపాజిట్లమీద 5 సం. కు సాలుకు 5¼% కు హెచ్చింపబడిందని తెలుప సంతోషిస్తున్నాము.

ఆంధ్ర, గుజరాత్, కేరళ, మహారాష్ట్ర, మద్రాసు, మైసూరు స్టేట్సులో మా 141 బ్రాంచి ఆఫీసులలో దేనిలోనైనా విచారించండి.

డిపాజిట్లు రు 18 కోట్లకు పైగా

The Canara Industrial & Banking Syndicate Ltd.,

రిజిస్టర్డు ఆఫీసు:
ముకుంద నివాస్, ఉడిపి.
మైసూరు స్టేట్.

సిండికేట్ బ్యాంకు

షిప్ చెవితో వ్రాడి మొట్టారు సైకిలు మీద పోయాడు.

ఆ దేవికమ్మ వాళ్ళని ఒక క్షణం విశ్రాంతి తీసుకోనివ్వదు. తన శరీరసుఖమే తప్ప తక్కిన వాళ్ళ సంగతి ఆమెకు పట్టదు. తాను తింటుంది ఇప్పట్లు ఊరికే. మేము తింటున్నామని గోల. పదేళ్ళబట్టి చూస్తున్నా.. ఈ మేనేజరు పదవి వదులుకోమని నాకు యిస్తుందేమో ఆని....


# తరచుగా మూత్ర విసర్జన

తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకర మైన చిహ్నం. అది శరీర తత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజురోజుకు రోగిని మృత్యు సమీపానికి తీసుకువస్తుంటుంది. ఆరంభంలో శారీరకంగా కానీ, మానసికంగాకానీ, శ్రమపడడానికి అయిష్టత, నడుం నొప్పి, దృష్టి మాంద్యం, తొడలవద్ద తిమ్మిరి, సర్వ సాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనబడుతూ వుంటవి. ఈ లక్షణాలు గోచరించటం తోనే తగిన చికిత్స చేయకపోతే, వుత్తరోత్తరా అమితదాహం, ఆకలి, నోరు, గొంతు ఎండుక పోవుట, దురద, కాళ్ళలో సంకటం, బరువు తగ్గటం, శరీరమంతా పోట్లు, కీళ్ళవాతం, కళ్ళ వార, టి. బి., కురుపులు, రాచపుండు, తదితర తీవ్రవ్యాధులకు గురికావలసి వస్తుంది. "వీనస్ చారం" బిళ్ళలు వాడి వేలాదిమంది శమనంపొంది మృత్యువాతపడకుండా తప్పించుకున్నారు. "వీనస్ చారం" బిళ్లలు ప్రాచీన యునాని వైద్యసిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా అరుదైన మూలికలతోను, వనస్పతుల సారములతోను, స్వాభావిక మైన క్షారములతోను, తయారుచేయబడ్డవి. ఈ చికిత్స మొదలుపెట్టిన రెండవ, లేదా మూడవరోజుమంచే అమితదాహం తగ్గి, తరచుగా మూత్రవిసర్జన చేయటం నిలిచిపోతుంది. కొద్దిరోజులలోనే మీకు సగానికి పైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ చారం" ఖర్చు తక్కువ. నిరపాయమయినది. తీసుకొనడం సులభం. ప్రత్యేక కఠినపథ్యాలుకానీ, వుపవాసాలు చేయవలసిన అవసరంకానీ వుండవు. రోగులు పుష్టికోసంబలప్రవర్ధకమైన వివిధపదార్థములను భుజించవచ్చును. కోరినవారికి పూర్తి వివరాలుకల కరపత్రం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్ళల ఖరీదు 6.75 న. పై. మాత్రమే. పోస్టేజీ నిమిత్తము రూ. 1.6. న. పై. అదనము. (ఒకేసారి రెండు, అంతకు పైగా, సీసాలను తీసుకున్న పోస్టేజీ వుచితం.) దొరుకుచోటు:

**Venus Laboratories (A.H.W.)**
**Post Box 587, Calcutta.**


యున్నాడు. వచ్చినా...అదే వచ్చినా... దెయ్యంలా వచ్చి ఈ టీ స్టాలుతో మేనేజరుగా మీకు టీ యిప్పించి సంతృప్తి పొందుతుంది. ఆ యిదంతా ఎందుకు చెబుతున్నానంటే... మీరు అప్పుడుగా మంచి అబ్బాయిల్లా కనిపించేరు కనుక!" ఖులా సాగా నవ్వింది శమంతకమణి.

"ముసలిది మనకు సర్టిఫికేటు యిచ్చిందిరా" అన్నాడు మావాడు.

"మన బతుక్కి వాళ్లే యిస్తారు. నీకారు దండుగ' నిలానా. నేను"

వేడి టీ కాళ్ళకు సత్తువ నిచ్చింది. కారు అక్కడే వదిలి నడిచాం.

ప్రక్కనే టెలిఫోన్‌లో ఒకఅందంగా అలంకరించు కున్న యువకుడు టెలిఫోన్ చేస్తున్నాడు.

"నిరీక్షణ" అన్నాడు మావాడు.

"అది ఎవరో వనజాక్షి కోసం"

ఎవరో ముష్టివాడు ప్రక్క కుళాయిలోంచి నీరు త్రాగి కడుపు నింపుకున్నాడు.

కాళ్ళనొప్పులు పట్టగానే టీస్టాలుముందు ఒక కుర్చీ చూసుకుని వంతెన పైన కూర్చున్నాం. ఎదురుగా అంతా సినిమా లా ఉంది.

ఒక పోలీసు వచ్చాడు టీ స్టాలు దగ్గరకు. టోపీతీసి సలాం చేశాడు. టీ త్రాగి పోయాడు.

ఒక కారు ఆగింది. ఒక తెల్లని ముసలి మనిషి టీ స్టాల్ దగ్గరకు వెళ్లింది. కాస్సేపు ఘర్షణ—

శమంతకమణి విరుచుకుపడ్తోంది. అరుస్తూ— తెల్లముసలిది చేతులు తిప్పుతూ అధికారం చెలా యిస్తోంది.

"దేవికమ్మా" అడిగాడు మావాడు.

"కావచ్చు" అన్నా.

చీర సర్దుకుంటూ, చిరచిరలాడుతూ దేవి కమ్మ కారులో కూర్చుంది. కారు పరుగెత్తింది. చీకటి పడింది. వంతెన మీద బల్బులు వెల్గాయి. అంతా పండు వెన్నెల కురుస్తున్నట్లుంది.

ముష్టివాడు పేవుమెంటు మీద చిరుగుగుడ్డ పరుచుకుని పాట మొదలెట్టాడు.

ఏ బతుకు ఏముంది
భూమయ్యతాతా
నీల్గి నీల్గి సాగింది భూమయతాతా
సేలుపంట ఏముంది భూమయ తాతా
మీయింటి ధర్మం ఏముంది భూమయతాతా
మింటినంతా మింగింది భూమయ తాతా.

ఒక కుర్రాడు పాటవింటూ జీళ్ళపాకం ముక్క ముష్టివాడిపళ్లెంలో విసిరాడు. నవ్వుతూ పాట వింటూ.

ముసలివాడు, పిరిచాడు కుర్రాడిని.

తల్లి కుర్రాడిని గదుముతూ లాక్కుపోయింది.

శమంతకమణి టీ స్టాలు సందడి ఎక్కువయింది. జనం టీ ఎక్కువ త్రాగుతున్నారు. మణి ఉపన్యాసాలు గాలిలో తేలి హుస్సేను సాగర్ కెరటాలలో తేలుతున్నాయి. "

"డ్జ క్రీ క్రా క్రీ—స్లస్ల— క్రాక్..... క్రాక్......"

శబ్దం ఎక్కువయింది.

జనమంతా ఒకసారి రోడ్డుమీదకు చూసారు.

కారు ఆగిపోయింది. టైరు పంచరు.

డ్రైవరు క్రిందకి దిగాడు.

యజమాని సేట్‌జీ—కారులోంచి దిగలేక పోయాడు.

శమంతకమణి బయటికి వచ్చింది. .....

కారువెట్టి డ్రైవరుకు సహాయం చేసింది.

ఎదురుగా చూస్తున్నవాళ్ళవైపు ఉరిమింది

"నేను మిలటరీలో ఉన్నప్పుడు ఎంతపని చేసే దాన్ని....ఒళ్ళు వంచి పనిచేయలేని వాడిబ్రతు కెందుకు?' అరిచింది.

కారులోని సేట్ శమంతకమణి చేతిలో రూపాయి రాల్చాడు. అది ఖంగుమంది. శమంతక మణి నవ్వులు కాంతులు వెదజల్లింది.

మావాడు మధ్యలో వసుందని వెళ్ళిపోయాడు కారులో.

ఎనిమిది గంటలు దాటింది.

హుస్సేనుసాగర్ కెరటాలు విసుపు అలల్లా నల్లగా ఎగురుతున్నాయి.

ఎంతసేపు కూర్చున్నానో నాకే తెలియదు. నిద్ర వచ్చిందనుకుంటా. కళ్ళు తెరిచేటప్పటికి నిర్మానుష్యంగా ఉంది వంతెన.

మావాడి స్థలంలో శమంతకమణి వచ్చి కూర్చుంది.

మొదట నాకు గాబరా వేసింది.

'నిద్ర అయిందా?...ఏం సుఖంగా పడు కున్నావు. అబ్బాయీ ...నాకు జన్మలో యింత సుఖంగా నిద్రరాదు.' నల్లకళ్లజోడు బైటికి తీసింది శమంతకమణి.

ఒక గ్రుడ్డికన్ను కనపడింది. శమంతకమణిలో బహుశా గాజుకన్ను, లైట్లవెలుగులో మెరు స్తోంది.

"మిలిటరీలో పనిచేశాను. ఒకసారి యుద్ధ రంగంలో సేవచేస్తుంటే, గాయపడిన సైనికు లకు బాంబులు రాలాయి. ఒక తునక కంట్లో జారి ఎగిరిపోయింది నల్లగుడ్డు' నవ్వింది" ఖులా సాగా శమంతకమణి. అసలు దుఃఖిని, పశ్చాత్తాపం కాని ఆమెలో కనిపించలేదు.

ముష్టి వాడు పేవ్ మెంటు మీద యింకా పాడు తూనే వున్నాడు—'భూమయ తాతా' అని.

"నేను నీకొక రహస్యం చెప్పనా' నా చెవిదాకా తన తల పెట్టింది శమంతకమణి.

"ఇక్కడ ఎవరూ లేరుగా—గట్టిగానే చెప్ప వచ్చు' అన్నాడు.

కంగారుగా దూరంగా జరిగింది. శమంతక మణి.

"ఆ ముష్టివాడు—నా మొగుడు'

నాకు ఆశ్చర్యం వేసింది.

"నమ్మతావా' అడిగింది ఆమె.

"మీరు చెబుతూంటే కాదంటానా?"

''అవును ఒకప్పుడు నేను మిలటరీలోకి వెళ్ళకముందు'...తర్వాత చెప్తాను'

నేను వింటున్నా.

''వాడు నన్ను గుర్తుపట్టలేడో లేదో, తెలియదు, నేను ఎక్కడ వుంటే అక్కడ కనిపిస్తాడు మరి ఎలా టీ స్టాల్సులో పనిచెయ్యడం.... కంపరమెత్తిపోతోంది. ఏడ్పింది హఠాత్తుగా శమంతకమణి......

'నాకు ఏమీ తోచదు. ఒక్కసారి ఇలా తెలియని వారికి చెప్పేస్తా సంగతులు' నవ్వింది శమంతకమణి.......

నేను మౌనం వహించాను. ఒక నిమిషం.

''ఈవేళ డబ్బులేదు. నెలాఖరు.... ఒక రూపాయివుంటే ఇవ్వవూ'అడిగింది శమంతకమణి.

ఆమె మాటలు, ప్రవర్తనా చాలా విచిత్రంగా ఉన్నాయి.

జేబులోంచి ఒక రూపాయి తీసి ఇచ్చాను.

వెండి రూపాయిచూడగానే గాజుకళ్ళు కూడా అదిరింది.

''నేను మీకింకొక రహస్యం చెప్పనా!'' లేచి నుంచుంది శమంతకమణి.

ఆమె వైపు వింతగా చూచాను.

''మీతో వచ్చాడు ఆయన ఎవరు?'

'నా స్నేహితుడు'

'కాదు' మాట కసిరింది ఆమె.

'మరి ఎవరు?'

'నా అక్కకొడుకు—ఆ సంగతి వాడికే తెలియదు. నీకూ తెలియదు. .... కాని నాకు తెల్సు....

''నా అక్క నన్ను గుర్తుపట్టడు ఇప్పుడు... ఎందుకో తెల్సా....అది సంసారం చేస్తోంది చక్కగా. నేను చెయ్యటంలేదు.....అందుకు.''

'నిజంగా' నవ్వలేను నేను.

ఎప్పుడైనా టీ కి రండి. మీ రూపాయి— ఈ రాత్రి వెలుగురూపాయి—మళ్ళీ పోతోను.

శమంతకమణి లేచి నడిచింది. వంతెన గోడ్డు మీద.

ముష్టివాడు పాట ఆపేసి చిరుగు దుప్పటి తీసుకుని బుజాన వేసుకుని, చేతిలోని సత్తు చిప్పతో గోడ్డుమీద పడ్డాడు. ఒక ఫర్లాంగు ముందు శమంతకమణి...వెనుక ముష్టివాడు... కనుచూపు అంతలో వంతెన రెండువైపు గట్లు దాటారు. నల్లబడోళ్ళలోకి పోయి వుంటారు. వారి తలలు గట్టిగా చెట్లలోకి దిగిపోయినట్లయింది దిగుతూంటే.

చీకటి వెలుగుల్లో ఒంటరిగా వంతెనగోడ్డు మీద నడిచాను.

హుస్సేను సాగర్ విషకెరటాల గాలి చావు ముందు మత్తుబాధలా, తూలుతోంది నా మీద. మర్నాడు సాయంత్రం మళ్ళీ అలాగే విహారానికి వచ్చాను, హుస్సేను సాగర్‌వంతెన మీదకు.

మావాడు తల్లిదండ్రులతో వాహ్యాళికి వచ్చి అక్కడే టీ త్రాగుతున్నాడు.

శమంతకమణి తుఫాన్‌లా రొద చేస్తోంది.

ముష్టివాడి శవం. కుళాయిగట్టు ప్రక్క నిటాగ్గా కొయ్యలా పడి ఉంది. కుక్కలు వాసన చూస్తున్నాయి. ప్రక్కన నిల్చుని...ఒక పోలీసు అధికారి అది చూపి, కారు ఆపి, ఊళవేశాడు.

ఇద్దరు మనుష్యులు దిగారు......

శవం కార్పొ టీ స్టాలు జనంలోకి వెళ్ళింది.

శమంతకమణి తుఫాన్ రొద ఒక నిమిషం ఆగింది.


తలవంచి టీ అందిస్తోంది.

వేడి వేడి టీలో ఆమె వేడి కన్నీరు బిందువొకటి రాలింది. తాగుతున్న టీ లో అవి రాలి నట్లు త్రాగినవాడికి తెలియలేదు. శమంతకమణి చెప్పలేదు.

నవ్వింది. పౌకర్లను గదిమింది. తుఫాన్‌లా రొద చేసింది.

కుర్రవాడొకడు గాలిబుడగలు టప్పున పేల్చాడు. రెండంతస్తుల బస్సు దెయ్యంలా గోలతో పోయింది. సీమ తంగేడు పువ్వులు రాలి పడ్డాయి బిచ్చగాడి శరీరం మీద.

✱


దొంగల బారినుండి అడవి జంతువుల నుండి మిమ్ము మీరే కాపాడుకోండి. యాత్రీకులకు,వన భోజవాలకు, డ్రామాలకు ఉపయోగకరం. తేలికైన 6 గుండ్ల ఆటోమేటిక్ రివాల్వరు. దాని తళ్ళు కన్నులకు మిరుమిట్లు గొల్పును.

777 888 999

రు 8/- రు 10/- రు 15/-


25 తోటాలు ఉచితం

అదనంగా 100 తోటాలు రు 5- తోలు సంచి రు 6- లైసెన్సు అవసరంలేదు

పోస్టేజి రు 2- అదనం

INDIAN CHAMBER OF SCIENCE,
(P-A.P.W.), Jullundur City.

హోం సినిమా ప్రొజెక్టర్
రు. 15/—



ఇంటివద్ద అద్భుతమైన వినోదము

మీ స్వంత యింట్లో మా ప్రొజెక్టరుతో సినిమాలోని సాహస కృత్యములు, ప్రేమ కలాపాలు మొదలైనవి చూచి ఆనందించండి. టార్చి లైటుగాని ఏసి డిసి ఎలెక్ట్రిసిటీగానివాడవచ్చును. ఫిలిం 35 ఎం. ఎం. బొమ్మలు స్క్రీన్ మీద కదులుతూ నాట్యం చేస్తూ వినోదం కలిగిస్తాయి. ధరలు. 15లు40లు. ఫిలిం మరియు 4' X 3' సైజు స్క్రీను. ఫిలిం చూపించే విధం ఉచితం పోస్టేజి రు. 4—50 న. పై. అదనం. డీలక్సు స్పెషల్ ప్రొజెక్టర్ ధర రు. 25 లు 60 లు, ఫిలిం 4 X 3' సైజు స్క్రీను. ఫిలిం చూపించే విధం ఉచితం. పోస్టేజి రు. 5— అదనం గిరాకీ విశేషంగా ఉంది నేడే ఆర్డరు పంపండి.

HOLLYWOOD CINEMA
CORP. (Regd.),
2194, Kalyanpura, Turkman Gate, (7)
DELHI-6.

ఆటోమేటిక్
50 షాట్స్
పిస్టల్



(లైసెన్సు అవసరంలేదు.)

అమెరికన్ మోడల్—50 తోటాల రిపీటెడ్ డయల్—పెద్దధ్వని, రవ్వలు లేచి దొంగలను భయపెట్టును. డ్రామాలకు ప్రత్యేకమైనది. ధరరు. 10—8,పోస్టేజి రు. 2—8, 25 తోటాలు ఉచితం. తోలుసంచి రు. 3/- అదనపు తోటాలు: డజను రు. 1/- ఎలెక్ట్రిక్ అండ్ రేడియోగైడ్—117 చిత్రములతో— రేడియో రిపేరింగు, వైరింగు, ఎలెక్ట్రికల్ మెకానిజంనేర్చుకోండి. ధర రు. 5/- పోస్టేజి రు. 1/—

జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

ILFA Products (AW)
Rafatganj, Aligarh (U.P.)